క్లుప్తంగా

చెరువు కట్టమీద మొక్కలు, ట్రీ గార్డ్స్ ఏర్పాటు



మొక్కలు నాటుతున్న రోటరీ క్లబ్ సభ్యులు

పర్చూరు (చినగంజాం): రోటరీ క్లబ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో నూతలపాడు గ్రామం చెరువు కట్టమీద పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి, ట్రీ గార్డులు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాకర్లపూడి చెన్నయ్య మాట్లాడుతూ చెట్లను పరిరక్షించే బాధ్యతను పంచాయతీ తరపున నిర్వహిస్తామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి భీమనేని హరిప్రసాద్, క్లబ్ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, భవనం రాజగోపాలరెడ్డి, సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన ఉత్పత్తులు



కషాయాల తయారీ విధానాన్ని వివరిస్తున్న ట్రైనర్ అప్పారావు

యద్దనపూడి: ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించి మంచి దిగుబడులతో పాటు అధిక ఆదాయం పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ శాఖ మాస్టర్ ట్రైనర్ సీహెచ్ అప్పారావు సూచించారు. శుక్రవారం మండలంలోని పూనూరు గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ ద్ధతులపై క్షేత్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఘనజీవామృతం, ద్రవజీవామృతం, పంటల్లో రసం పీల్చు పురుగుల నివారణకు నీమాస్త్రం ఏ విధంగా తయారు చేసుకోవాలో, ఏవిధంగా పిచికారీ చేయాలి అన్న విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎల్‌టూ వెంకటరత్నం, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

రామనాథంబాబుకు మాతృ వియోగం



సీతారావమ్మ (ఫైల్)

పర్చూరు (చినగంజాం): ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్, పర్చూరు నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు రావి రామనాథంబాబు మాతృమూర్తి రావి సీతారావమ్మ శుక్రవారం మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు శనివారం ఉదయం 10 గంటలకు అడుసుమల్లిలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

జగనన్న చేదోడులో 68 మందికి లబ్ధి

బల్లికురవ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న చేదోడులో మండలంలోని 20 సచివాలయాల పరిధిలో 65 మందికి లబ్ధి చేకూరినట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్ వృత్తిలో ఉన్నవారికి రూ. 10 వేల చొప్పున జమ చేసినట్లు వివరించారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం



రక్తం అందజేస్తున్న దాత స్వాములు

అద్దంకి: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో శుక్రవారం రోటరీ బ్లడ్ బ్యాంకు చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సాహంతో 421 రక్తదానం నిర్వహించారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణి కన్నెబోయిన సునీతకు ఓ పాజిటివ్ రక్తం అవసరమని డాక్టర్ సూచించారు. అద్దంకికి చెందిన కనపర్తి స్వాములు రక్తదానం చేశారు. రక్తదాతకు గర్భిణి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ పూర్వ అధ్యక్షుడు ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఎన్నిక



ఎంపికకై కమిటీ సభ్యులతో రామారావు

చినగంజాం: చినగంజాం గ్రామ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఎన్నిక శుక్రవారం స్థానిక గంగా పార్వతీ సమేత చిదంబరేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించారు. నాయీ బ్రాహ్మణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు మార్కాపురం వెంకట రామారావు అధ్యక్షతన నిర్వహించారు. అధ్యక్షుడుగా కొండపాటూరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా మాచవరపు బాల సుబ్రమణ్యం ఎంపికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా ఏ సురేష్ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.



క్యాంపులో ఈసీజీ పరీక్షను పరిశీలిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



వైద్య శిబిరానికి వచ్చిన వారితో మాట్లాడుతున్న వెంకటేష్

ఇంటింటికి రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

- జేఏఎస్ వైద్య శిబిరాలకు విశేష స్పందన
- పాల్గొన్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, వెంకటేష్

చీరాల టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఇంటింటికి ఆరోగ్య రక్షణగా నిలుస్తోందని వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. శుక్రవారం చీరాల నియోజకవర్గంలోని చీరాల మండలంలోని రామకృష్ణాపురం సచివాలయం -1, మున్సిపాలిటీలోని విఠల్‌నగర్ సచివాలయం పరిధిలో, వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం సచివాలయం-1 పరిధిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను వెంకటేష్ పరిశీలించారు. జేఏఎస్ వైద్య శిబిరాలకు వస్తున్న వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అందిస్తున్న వైద్య సేవలు, శిబిరంలో ఏర్పాటు చేసిన సదుపాయాలు, వైద్యులు, వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తక్కువ ఖర్చుతో తయారు చేసిన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను రుచి చూశారు. ప్రజల వద్దకే వైద్యులు, వైద్య బృందాన్ని పంపి అన్నిరకాల వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలకు రిఫర్ చేయడం చరిత్రలో నూతన అధ్యాయాన్ని రూపొందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందని వెంకటేష్ కొనియాడారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, తహశీల్దార్లు ప్రభాకరరావు, అశోక్‌వర్ధన్, ఎంపీడీవోలు నేతాజీ, రూతమ్మ, కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బి.జైసన్‌బాబు, పార్టీ అధ్యక్షుడు అంకాళరెడ్డి, సుబ్బారావు, జేసీఎస్ కన్వీనర్లు సాంబశివరావు, శ్రీధర్, ఏపీఎం సుబ్బారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వైద్య సిబ్బంది ఉన్నారు.



వలపర్లలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్య,ఆరోగ్య సిబ్బంది

జగనన్న ఆరోగ్య సురక్ష రోగులకు వరం..

బల్లికురవ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామాల వారీగా అన్ని రకాల పరీక్షలతో వైద్యసేవలు అందించేందుకు క్యాంపుల ఏర్పాటుతో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం కొప్పరపాడు గ్రామంలో ఉచిత క్యాంపులో భాగంగా 420 మందికి వివిధ రకాల పరీక్షలతో మందులు పంపిణీ చేశారు. క్యాంపులో భాగంగా గుండెకు సంబంధించి ఈసీజీ, పరీక్షలను ఎలా చేస్తున్నారని చైతన్య పరిశీలించారు. క్యాంప్‌లో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, సర్పంచ్ బండారు వెంకాయమ్మ, గురువయ్య, జేసీఎస్ అధ్యక్షుడు టి. నరేష్, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ వైద్యాధికారులు పాల్గొన్నారు.

620 మందికి వైద్య పరీక్షలు..

మార్టూరు: తలపర్ల గ్రామ సచివాలయ పరిధిలో జేఏఎస్ శిబిరంలో 620 మంది రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఏడుగురు రోగులకు శస్త్ర చికిత్సల నిమిత్తం పలు ఆసుపత్రులకు సిఫార్సు చేశారు. కార్యక్రమంలో వైద్యులు అశోక్‌రెడ్డి, నిహారిక, రామచంద్రారెడ్డి, రాజశేఖర్, ఎంపీడీవో జి నితిన్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు సింగారెడ్డి, అంజిరెడ్డి, బడుగు అనురాధ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: అద్దంకి మండలంలోని బొమ్మనంపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య హాజరై రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, తహశీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం: మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెంకటేష్ మాట్లాడారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ కాలంలో 6 కోట్ల మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలతో సరికొత్త రికార్డు నెలకొల్పి సీఎం చరిత్ర సృష్టించారని చెప్పారు. 8,625 వైద్య శిబిరాలకు 38.8 లక్షలు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ప్రతి గడప గడపకు వెళ్లి వైద్య సిబ్బంది 6.07 కోట్లకు పైగా నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, మండల పార్టీ సభ్యులు బొడ్డు సుబ్బారావు, పులి వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, మద్దులూరి సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

సమస్య విన్నారు.. పరిష్కారం చేశారు

- రూ.20 లక్షలతో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: తమ నివాస గృహాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది.. మా సమస్యను పరిష్కరించండి సార్.. అంటూ ఇటీవల నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో రామకృష్ణాపురం కాలనీవాసులు వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌కు విన్నవించుకున్నారు. స్పందించి ఆయన వెంటనే గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న జనరంజక పరిపాలనలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.నేతాజీ, కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, పార్టీ రూరల్ అధ్యక్షుడు ఏ.అంకాళరెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, జయరావు, బుజ్జి, సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

ప్రతి గడప గడపకు సంక్షేమ ఫలాలు



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

వేటపాలెం: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు వలంటీర్‌ల ద్వారా ప్రతి గడప గడపకు చేరుతున్నాయని వైఎస్సార్ సీపీ చీరాల నియోజవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ ప్రాంగణంలో మండల పార్టీ ముఖ్య నాయకులతో 'ఏపీకీ వైఎస్ జగనే మళ్లీ ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సీఎం జగన్ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని అన్నివిధాల అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నారని చెప్పారు. ఎటువంటి దలారి వ్యవస్థ లేకుండా అర్హత గలిగిన ప్రతి ఒక్కరికి నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. ఇటీవల నిర్వహించిన సురక్ష పథకంలో రాష్ట్రంలో చీరాల నియోజవర్గం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఏపీకి వైఎస్ జగనే మళ్లీ సీఎం కావలనే దానిపై అర్థం అయ్యేలే వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివా సరావు, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంటేశ్వర్లు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు మద్దులూరి సీతామహాలక్ష్మి, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, జంగిలి రామారావు, కర్ణ లక్షరావు, పృథ్వీ చంద్రమోహన్, దంతం హనుమంతరావు, బంగారు జ్వాల, వేటగిరి సంజీవరావు, పులి శ్రీనివాసరావు, ఆవుల అశోక్, సాధు రాఘవ, సచివాలయ కన్వీనర్‌లు, వలంటీర్లు, గృహసారదులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయి..

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి

కారంచేడు: రాష్ట్రంలో జరుగుతున్న అన్ని ప్రాంతాల అభివృద్ధి, పేద ప్రజలకు క్రమం తప్పకుండా అందిస్తున్న అనేక రకాల సంక్షేమ పథకాలే మళ్లీ మన జననేత, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తాయని వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని కొడవలివారిపాలెం సచివాలయ పరిధిలోని రంగప్పనాయుడువారిపాలెం, కేశవరప్పాడు, స్వర్ణపాలెం గ్రామల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రజలతో మమేకమయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, వైస్ ఎంపీపీ ఐనంపూడి వనజ, పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివారామప్రసాద్, మండల పార్టీ కన్వీనర్ దండా చౌదరిబాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కొర్రపాటి అనీల్‌బాబు, దగ్గుబాటి రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, యార్లగడ్డ పాపారావు, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్‌అహ్మద్, కారుమూడి సుబ్బారెడ్డి, తోకల కృష్ణమోహన్, కొడాలి ధర్మానందరావు, గోగినేని సతీష్, గుమ్మడి రాంమ్మోహనరావు, చల్లా సుబ్బారెడ్డి, కారంచేడు, పర్చూరు, మార్టూరు, యద్దనపూడి, ఇంకొల్లు మండలాలకు చెందిన నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి, స్థానిక నాయకులు

అంకితభావంతో విధులు నిర్వహించాలి

చీరాల టౌన్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్దీత సమయంలోగా విచారించి పరిష్కరించాలని తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు సూచించారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ, పట్టణ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు.

నేడు పోతినవారిపాలెంలో గడప గడపకు

కారంచేడు: మండలంలోని తిమిడెదపాడు, ఆదిపూడి గ్రామ సచివాలయం పరిధిలోని పోతినవారిపాలెం, యర్రంవారిపాలెం గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ హాజరు అవుతారని పర్చూరు పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. కార్యక్రమానికి నియోజకవర్గంలోని జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, మండల కన్వీనర్‌లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.



అద్దంకి వేయిస్తంభాల దేవస్థానంలో సరస్వతి దేవిగా అమ్మవారు



వేటపాలెంలో సరస్వతిదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి..



కారంచేడు వైష్ణవాలయంలో అమ్మవారి అలంకరణ



జాగర్లమూడిలో సరస్వతి దేవి అలంకరణలో ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు

సరస్వతీ నమస్తుభ్యం.. వరదే కామరూపిణీ

సాక్షి నెట్‌వర్క్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శుక్రవారం సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. పలు ఆలయాల్లో భక్తులు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించారు. తల్లిదండ్రులు చిన్నారులకు అక్షరభ్యాసరం చేయించారు.



చీరాలలో సరస్వతీ పూజలు నిర్వహిస్తున్న చిన్నారులు



పర్చూరులో పూజలు చేస్తున్న మహిళలు



నూతలపాడులో భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి ఆలయంలో అమ్మవారు



చినగంజాంలో సరస్వతీదేవి అవతారంలో అమ్మవారు



చెన్నుపల్లిలో అలంకారంలో సరస్వతీదేవి అమ్మవారు



అద్దంకిలో పూజలందుకున్న సరస్వతీదేవి అమ్మవారు

సేవా తత్పరతను అలవరచుకోవాలి



పౌష్టికాహారం అందిస్తున్న మాజీ మంత్రి లక్ష్మీ పద్మావతి

చీరాల రూరల్: మానవతా విలువలను పాటిస్తూ ప్రతి ఒక్కరూ సేవా తత్పరతను అలవరచుకోవాలని మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీ పద్మావతి అన్నారు. చీరాల ఆశారేఖా మహిళా మండలి ఆధ్వర్యంలో నువ్వుల శ్రీకాంత్ ఆర్థిక సహకారంతో శుక్రవారం హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహారాన్ని లక్ష్మీ పద్మావతి చేతులు మీదుగా అందించారు. కార్యక్రమంలో సీబీవో అధ్యక్షురాలు నాగేంద్రమ్మ, సంఘ సీఎం శ్రీనివాసరెడ్డి, పీడీ శ్రీనివాసరెడ్డి, సభ్యులు, బాధితులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకు..



సమస్యలు తెలుసుకుంటున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

- ఏపీ శాప్ నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

జే.పంగులూరు: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉద్దేశం అని ఏపీ శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండల పరిధిలోని కొండమంజులూరు గ్రామంలో మూడో రోజు శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణచైతన్య పాల్గొని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి బాధలు తెలుసుకుంటూ, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలపై ఆరా తీస్తూ, లబ్ధిదారులై ఉండి పథకాలు అందకుంటు సచివాలయ సిబ్బంది పిలిచి వెంటనే సమస్యను పరిష్కరిస్తూ గ్రామంలో కార్యక్రమం ముందుకు సాగింది. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు జంపాని రవి, గ్రామ సర్పంచ్ చొప్పరపు ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యుడు సుప్రియా రాంబాబు, ఉపసర్పంచ్ చింతల రాఘవయ్య, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు వెంకన్నబాబు, రాజా, ఆంజనేయులు, వేణు, పూర్ణయ్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.